మద్యం అధిక ధరలు అవాస్తవం సుమీ...!

విశాలాంధ్ర-కొయ్యూరు : మండల కేంద్రమైన రాజేంద్రపాలెం కులశేఖర్ వైన్స్ షాపులో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని నిర్ధారణ అయింది. ఈ సంక్రాంతి పండగ సందర్భంగా విక్రయాలు అధికమవడంతో ఒక దశలో మద్యం స్టాక్ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో కొంతమంది స్థానికులు మద్యం కొలుగోలుకై పోటీ పడిన తరుణంలో కొంతమందికి మద్యం కొరత ఏర్పడింది. ఇదే సమయంలో యజమాని కూడా లేకపోవడంతో సేల్స్ బాయ్ అరువు ఎట్టి పరిస్థితుల్లో లేదని చెప్పడంతో ఆగ్రహించిన కొంతమంది కొనుగోలుదారులు ఉద్దేశపూర్వకంగానే మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేసినట్టు తెలిందీ . ఈ విషయమై సేల్స్ బాయ్ పల్లోజు నూకరాజును వివరణ కోరగా... వరుసగా పండగ రెండు రోజులు మద్యం డిపోలు సెలవు కావడంతో మద్యం స్టాకు కొరత ఏర్పడిందని, మద్యం అధిక ధరలకు విక్రయించారనడంలో ఎటువంటి వాస్తవం లేదని వివరణ ఇచ్చారు.

విలువలను పాటించే పత్రిక 'విశాలాంధ్ర'

తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి జ్ఞానేశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : పత్రికారంగ, పాత్రికేయ రంగ విలువలను పాటించే పత్రిక విశాలాంధ్ర అని తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. విశాలాంధ్ర క్యాలెండర్‌ను పార్టీ నాయకులు, నాయకురాళ్లతో కలసి శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్రికా రంగంలో విలువలను పాటించే పత్రికగా విశాలాంధ్రకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. అదే క్రమంలో ఆ పత్రిక ప్రతి ఏటా రూపొందించే క్యాలెండర్ రూపకల్పన అత్యద్భుతంగా ఉంటుందన్నారు. ప్రజలు మెచ్చిన క్యాలెండర్‌గా, పత్రికగా విశాలాంధ్ర గత 70 ఏళ్లుగా విలువలను పాటిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమించే ఇటువంటి పత్రికకు ఎల్లప్పుడూ ప్రజాధరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు. మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, దేపూరి కృష్ణవేణి, సేవ ఈశ్వరమ్మ, బేత నూక రత్నం తదితరులు పాల్గొన్నారు.

పండుగలో ఏరులై పారిన మద్యం

గ్రామగ్రామన తెరుచుకున్న బెల్ట్‌షాపులు

విశాలాంధ్ర-జి.మాడుగుల : సంక్రాంతి పండగ పూట మండలంలో మద్యం ఏరులై పారింది. మండల కేంద్రానికి వచ్చి మద్యం కొనుక్కోవడానికి ఇబ్బంది పడ్డా జనాలు అధిక ధరలు చెల్లించి గ్రామంలో వెలిసి నా బెల్ట్ దుఖానానికే ఆశ్రయించారు.బెల్ట్ షాప్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రతి గ్రామాల్లో యదేచ్ఛగా బెల్ట్ షాపులు నిర్వహించారు. ప్రతి బాటిల్‌లో సుమారు 100 నుండి 120 రూపాయలు అధిక ధరకు అమ్ముకొని తమ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిర్వహించు కున్నారు. మద్యం దుకాణంలో వ్యాపారం పెంచుకోవడానికి ఎమ్మార్పీ కంటే 10 రూపాయలు అధికంగా అమ్మడంతొ పాటు బెల్ట్ షాపులకు వీరే అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం వ్యాపారం పెంచుకోవడానికి బెల్ట్‌షాపులను నిర్వహణ తెర తీయడంతో విమర్శలు వినిపిస్తున్నాయి.

పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ దివాస్ లక్ష్యం

సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : పరిసరాల పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో యూ ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద చెత్త తొలగించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రంతో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సచివాలయ, వైద్య ఆరోగ్యశాఖ, పారిశుద్ధ్య సిబ్బంది, ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వందన్ వికాస కేంద్రాల అభివృద్ధికి చర్యలు : ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర-రంపచోడవరం :ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఏడు మండలలలో వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్ లతో, ఎపిడితో, డిపిఎంలతో, ఎపీఎంలతో, సీసీలతో వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్లతో వర్క్ షాప్ నిర్వహించి అదేవిధంగా వందన్ వికాస కేంద్రాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వందన్ వికాస కేంద్రాలు ఏజెన్సీలోని ఏడు మండలాల్లో అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏడు మండలాల్లోని 114 వందన్ వికాస కేంద్రాలు ప్రస్తుతం కలవని అదేవిధంగా ఒక్కొక్క వందన్ వికాస కేంద్రానికి 15 లక్షల చొప్పున వివిధ రకాలైన అడవి ఉత్పత్తులు కొనుగోలు చేయుటకు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ వందన వికాస కేంద్రాల సభ్యులు జీడిపిక్కలు, కొండ చీపుర్లు, చింతపండు, పసుపు, జాఫరాలు తదితరవి కొనుగోలు చేసి ప్రాసెసింగ్ అనంతరం జిసిసి ద్వారా మార్కెట్కు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వందన్ వికాస కేంద్రాలకు కొనుగోలు చేసిన ఉత్పత్తులు ఎక్కడికక్కడ తరలించే విధంగా మినీ వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏడు మండలాల్లోని 114 వందల వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లు ఏ ఏ పరికరాలు కావాలో తీర్మానులతో ఈ సమావేశానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి వందన్ వికాస కేంద్రానికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా రైస్ మిల్లు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ముందుగా ఏజెన్సీలోని టీవీటీజీలకు ప్రత్యేకంగా 4 వందన్ వికాస కేంద్రాల ఏర్పాటైన వాటికి కావలసిన మిషనరీలు కొనుగోలుచేసి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని గిరిజన తెగ వారు ఇంకా వందన వికాస కేంద్రాలలో జాయిన్ కావలసిన వారు ఉంటే జాయిన్ చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈరోజు వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లకు ఏవేవి కొనాలో, ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి పి.డేగలయ్య, డిపియంలు అపర్ణ, పరమేశ్వరరావు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, అన్ని మండలాలకు సంబంధించిన ఏపీఎంలు, సీసీలు, అన్ని మండలాలకు సంబంధించిన వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం
రాష్ట్ర పర్యాటక శాఖ సభ్యులు కిల్లు రమేష్ నాయుడు

విశాలాంధ్ర-పాడేరు : సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్ అని రాష్ట్ర పర్యటకశాఖ సభ్యులు కిల్లు రమేష్ నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని పాడేరు స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక వ్యక్తి కాదని ఆయన ఒక ప్రభంజనం మని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవిస్తున్నారంటే దానికి కారకులైన వారిలో ఎన్టీఆర్ ఒకరిని కొని ఆడారు. తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ను గుండెల్లో పెట్టుకున్నారని అభిప్రాయ వ్యక్తం చేశారు. సంక్షేమం అనే పదానికి నిజమైన నిర్వచనం చెప్పింది ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఆకలితో అలమటిస్తున్న ఎంతోమంది పేదలకు రూపాయికి బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్టీఆర్ ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారని తెలుగువారి ఆత్మగౌరవ ఒక ప్రతీక ఎన్టీఆర్ అని కొనియాడారు. రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి గొప్ప కథనాయకుడిగా గొప్ప నాయకుడిగా ఎదగాలని అన్నారు.ఎన్టీఆర్ ప్రారం భించిన రెండు రూపాయల కిలో బియ్యం.. ఈరోజు దేశవ్యాప్తంగా ఫుడ్ సెక్యూరిటీ యాక్టుగా అవత రించింది. చదువుకున్న వ్యక్తులు రాజకీయాల్లోకి రావాలని కోరుకున్న వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ ఒక ఆదర్శం, ఒక స్ఫూర్తి. రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినిమాలలో ఓగొప్ప వ్యక్తిగా ఎదిగారు. గతంలో దోపిడీకి కేంద్రంగా ఉన్న రాజకీయాలను సమూలంగా మార్చి చూపించారు. ఆడబిడ్డకు ఆస్తి హక్కు ఎన్టీఆర్ వల్లే సాధ్యం అయింది. మహిళ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. పేదరికం నిర్మూలన ఎన్టీఆర్ కల.. ఇదే టీడీపీ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి సభ్యులు బొర్రా నాగరాజు, కోడా వెంకట సురేష్ కుమార్, రమణమూర్తి, రాధాకృష్ణ నాయుడు, రోబ్బి రాము, మూర్తిబాబు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరం మండలం పి.ఎర్ర గొండ ఏకలవ్య పాఠశాలలో శనివారం జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించారు.రంపచోడవరం డీఎస్పీ గుడిదేసి సాయి ప్రశాంత్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.264 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 114 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని,150 మంది పరీక్షకు హాజరు కాలేదని పరీక్షల చీఫ్ సూ పర్డెంట్ శ్రీపాద రామకృష్ణ తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఎంఆఓ. తాతబ్బాయి దొర,ఎంఆఓ. 2 వెంకటరమణ, సీఐ నరసింహ మూర్తి, ఎస్ఐ రామకృష్ణ, నవోదయ పరిశీలకుడు పి.భాస్కరాచారి పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో స్వచ్ఛత దివాస్ కార్యక్రమం

విశాలాంధ్ర-డుంబ్రిగూడ: మండల కేంద్రం డుంబ్రిగుడలో స్వచ్ఛత దివాస్ హీ సేవా కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం లో గాంధీజీ చిత్రపటానికి సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు గీత నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిషత్తు, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో స్వచ్ఛతను చేపట్టారు. ఉప సర్పంచి జగ్గునాయుడు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర - కూనవరం : పెద్దార్కూరు గ్రామానికి చెందిన పాయం మేఘన 20 అనే బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని శనివారం అనారోగ్యంతో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మర ణించారు. ఈమె సిపిఎం పార్టీ మాజీ ఎంపీటీసీ పాయం సత్యనారాయణ రెండవ కుమార్తె. విజయవాడలోని ప్రైవేట్ కాలేజీలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా అనారోగ్యం పాలై ఇంటికి వచ్చి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మేఘన మృతితో గ్రామం అంతా విషాదఛాయలు అలుముకున్నాయి.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు **మారేడుమిల్లి, రంపచోడవరం,** ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం. **7989138129, 7386603589**

కేంద్రం వైఖరి దుర్మార్గం : రైతు సంఘాల సమన్వయ సమితి

విశాలాంధ్ర- బెలగాం : రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి చాలా దుర్మార్గంగా ఉందని రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈమేరకు శనివారం పార్వతీపురం (ఇఫ్టూ) ఐ.ఎఫ్.టీ.యు కార్యాలయంలో జరిగిన సమన్వయ సమితి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఎపి రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, గిరిజన సంక్షేమ సంఘం, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్, అయ్యర్ల సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘ నాయకులు పి. రమణి అధ్యకతన జరిగిన సమావేశంలో నాయకులు రైతు సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బంటు దాసు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బొత్స నర్సింగరావు, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ నాయకులు పి. శ్రీనునాయుడు, ఎం. భాస్కరావు (భాష) ఎపి రైతు సంఘం నాయకులు ఈవి నాయుడు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, అయ్యర్ల సంఘం నాయకులు పి. సంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు తదితరులు మాట్లాడుతూ రైతులకు, వ్యవసాయానికి నష్టం చేసే నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రాణాలను పణంగా పెట్టి రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాటం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. జనవరి 26వ తేదీన దేశావ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా 26న పార్వతీపురంలో 'నిరసన ప్రదర్శన' నిర్వహిస్తామని తెలిపారు. పార్వతీపురం పాత బస్టాండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే ప్రదర్శనలో రైతాంగం, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కె. కిరణ్, ఎస్. సాయిశ్రీనివాస్, కె. సన్ని బాబు, ఎ. కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పరిశుభ్రత పాటించాలంటూ ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట : స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సీతంపేట మండల పరిషత్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించిన మహమ్మద్ జియుద్దీన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీలు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో, వీధుల్లో, ఇంటి పరిసరాలలో, పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ పి.రంగ లక్ష్మి, సర్పంచ్ ఏ. కళావతి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడలి వ్యూపాయింట్ ఆటో ప్రమాదంలో గాయపడిన ఇద్దరు మృతి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం ఆడలి వ్యూ పాయింట్ సమీపంలో మూడు రోజుల క్రితం గురువారం ఆటో అదుపుతప్పడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బొడ్డు యశోదమ్మ (58) మహిళ నేడు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది అని, ఆ సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న అదే రోజు వెలమగూడకు సవర. రెల్లియ్య 64 ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి కేజీహెచ్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు తెలిపారు. మృతి చెందిన మహిళ యశోదమ్మ బూర్జ మండలం కురుంపేట గ్రామంకు చెందిన మహిళగా తెలిపారు. ఆడలి ఘాట్ రోడ్లో వివిధ ప్రమాదాల్లో అనేకమంది చనిపోవడం, చాలా విచారకర మని పార్వతీపురం మన్యం సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి. మన్మధరావు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయాలను శాసించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: దేశ రాజకీయాలలో శాసించిన గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నర్సీపురంలో రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం క్యాంప్ ఆఫీసు వద్ద మెగా వైద్య సేవ నిర్వహించారు. ఈ శిబిరాల్లో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు చేశారు.850 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారికి సుపరిపాలన అందించేందుకు నందమూరి తారక రామారావు నడుము కట్టారు తెలుగుదేశం పార్టీని స్థాపించి 8 నెలల్లోనే అధికారాన్ని చేపట్టి పేదలు బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారు అన్నారు.కుతంత్రాలు చేపట్టిన అన్నింటిని ధైర్యంగా ఎదుర్కొని తెలుగు ప్రజల కోసం క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని చాటి చెప్పారని ఎమ్మెల్యే అన్నారు. తెలుగు ప్రజల కోసం పుట్టిన పార్టీని నందమూరి తారక రామారావు ఆశయాలను చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకు వెళుతూ రాష్ట్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారని అన్నారు. తెలుగు ప్రజలు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ వారికి కోసం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 6న ఛలో శ్రీకాకుళం

ఎఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బెలగాం : ఫిబ్రవరి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళంలో జరిగే (ఎఐవైఎఫ్) అఖిల భారత యువజన సమాఖ్య 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు సింహాద్రి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి ప్రభుత్వ బాధ్యతని, లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకుందామని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, విశాఖ ఉక్కు పరిరక్షణ, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై, కార్పోరేట్ల సంపద పున: పంపిణీ కొరకు కదులుదాం రండి, కలిసి నడుద్దాం రండి అని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 6వ తేదీ నుంచి శ్రీకాకుళంలో జరిగే ఎఐవైఎఫ్ మహాసభలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింహాద్రి దుర్గారావు, ఆర్వీఎస్ కుమార్, ఎఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ములంచెట్టు నుండి జారిపడిన గిరిజనుడు మృతి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం కోడిస పంచాయతీ, బిల్లగూడ గ్రామానికి చెందిన సవర. బుడ్డయ్య 65 శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మృతి చెందారని సబ్ ఇన్స్పెక్టర్ అమ్మానరావు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

విశాలాంధ్ర-పార్వతీపురం/జియ్యమ్మవలస:మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం జియమ్మవలస మండలం కుదమ పంచాయతీ పెదకుదమ గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పార్వతీపురం మన్యం జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని సూచించారు. ప్రతీ నెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, బజార్లు తదితర ప్రదేశాల్లో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచాలని, స్వర్ణ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు పురపాలక సిబ్బందికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహనా ఉండాలని, ప్లాస్టిక్ రహిత జిల్లాను నిర్మించే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కోనెల ఒక్కోథీమ్‌తో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్తను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంచేసి, బ్లీచింగ్ చల్లాలని పురపాలక సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈసందర్భంగా గ్రామంలో పారిశుధ్యం, కాలువలు, తాగునీటి పైపులైన్లు తదితర అంశాలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం, ఎల్విన్ పేట జంక్షన్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచానికి తెలుగు జాతి యొక్క కీర్తి, ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన నందమూరి తారకరామారావు ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, పద్మావతి, శంకర్రావు, వెంకట్రావు, సుధా, కామేశ్వరరావు, జయంత్, దాసు, రమేష్, ఆనంద్, ఇతిష్, చలపతిరావు, రామకృష్ణ, సిబేశ్వరరావు, మన్మధ, రామారావు, తదితరులు పాల్గొన్ని స్వర్గీయ నందమూరి తారక రామారావుకి నివాళులు అర్పించారు.

స్వచ్ఛతహే లక్ష్యంగా కృషి చేయాలి

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ప్రభుత్వం పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతహే లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రం పార్వతీపురం పురపాలక సంఘం నెహ్రూ మార్కెట్ వద్ద ఆయన స్వచ్ఛత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చీపురు చేత పట్టి చెత్తను ఊడ్చారు. పరిసరాల శుభ్రంగా ఉంచుకుంటే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందిని స్వచ్ఛ పార్వతీపురం కి మనమంతా కలిసి సాగుతామని అన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు తద్వారా అందరికీ చక్కని ఆరోగ్యం సమకూరేలా ప్రయత్నించేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోన గౌరీశ్వరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రాజు సానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు, మున్సిపల్ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

20న మండల సర్వసభ్య సమావేశం... సర్వం సిద్ధం

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యుఎస్‌వి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి ఆదేశాల మేరకు ఈనెల 20న స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఉదయం 10:30 నిమిషాలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మండలంలోని జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులతో పాటు, మండల ప్రాదేశిక సభ్యులు (ఎంపిటీసి), సర్పంచులు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో ప్రజలు భాగస్వాములు కండి

కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులు

విశాలాంధ్ర - రంపచోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రజలందరూ భాగస్వాములు కావాలని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండే విధంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత ఉండే విధంగా 12 నెలలు 12 రకాలుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన ఏజెన్సీ ప్రాంతం టూరిజం అభివృద్ధి చెందేవిధంగా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. మన గ్రామం, మన మండలం, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం అభివృద్ధి చెందాలంటే అందరూ ఆరోగ్యంగా ఉండి ఎక్కడికక్కడ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అదేవిదంగా అందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. మీ మీ గ్రామాలలో సిసి రోడ్డులు మంజూరు అయి రోడ్డులు వేసినప్పుడు డ్రైనేజీ కి స్థలం వదిలి రోడ్డులు వేయాలని అమె అన్నారు.ప్రతి రోజు అందరు వేడినీరు త్రాగాలని అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమం 12 నెలలపాటు 12 రకాలుగా నెలకొక కార్యక్రమం చొప్పున ప్రతి నెల మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం డిసెంబర్ 25వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏజెన్సీ ప్రాంతం టూరిజం అభివృద్ధికి అనుకూలంగా ఉందని అదేవిధంగా టూరిజం అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టి టూరిజం ప్రాంతంలో ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం వేయకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీల ద్వారా తగు చర్యలు చేపట్టి మహిళలకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొన్ని టూరిజం ప్రాంతాలలో కాలం చెల్లిన మందులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా నిర్మూలించాలని మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి సమావేశం దృష్టికి తీసుకురాగా వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి కాలం చెల్లిన మందులు ఎక్కడబడితే అక్కడ వేయకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఏజెన్సీలో ప్రతి గ్రామంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో అందరం కలిసికట్టుగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రతి వ్యక్తి ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఎక్కడబడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన చెత్తకుండీలలోనే చెత్త వేసిన ఎడల సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా ఒకచోట చెత్తను డంపు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతం ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలంటే ముఖ్యంగా మన గృహాల చుట్టూ అదేవిధంగా పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రతగా ప్రభుత్వంతోపాటు ప్రజలందరూ కలిసికట్టుగా ప్రజలందరూ ముందుకు రావాలని ఆమె అన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం నుండి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో, మహిళా సంఘాలతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బందితో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గురించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై శాసన సభ్యురాలు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అదేవిధంగా వివిధ ప్రజా ప్రతినిధులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె. బాలకృష్ణ,ఎంపీటీసీలు కె.వంశి, ఉలవల లక్ష్మి, గెద్దాడ సర్పంచ్ వి.ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి షరీఫ్, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, డిఎల్పిఓ.పి. నర్సింగరావు, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, తాసిల్దార్ పి.రామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి కె. లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ, అడబాల బాపిరాజు, యం.వీరబాబు, అప్పారావు మహిళా సంఘాలు, వివిధ సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది, వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం శ్రీకారం చుట్టారు. ప్రతి మూడవ శనివారం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శనివారం సాలూరు మున్సిపాలిటీలో మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేత చీపురు పట్టారు. రహదారులను శుభ్రం చేశారు. స్ఫూర్తి పొందిన ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొని చీపుర్లు పట్టి శుభ్రత కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రహదారి ప్రక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు బాగా పెరిగి ఉండటంతో కొడవలి పట్టి వాటిని తొలగించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యునిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పల్లెలు, పట్టణాలలో ఎక్కడా అపారిశుధ్యం ఉండకుండా మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు ఏర్పాటు చేసుకోవడం మన బాధ్యత అన్నారు. చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం - ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త - పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఒక్కో నెలలో ఒక్కో థీమ్‌తో... ప్రతి నెల ఒక థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర -

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఆమె వెల్లడించారు. జనవరి మాసంలో 'న్యూ ఇయర్-క్లీన్ స్టార్' థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో 'సోర్సు-రిసోర్సు', మార్చిలో 'అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్-ప్రమోట్ రీయూజబుల్స్', ఏప్రిల్‌లో 'ఇ-వేస్ట్, మేలో 'నీరు-మీరు', జూన్‌లో 'బీట్ ది హీట్', జులైలో 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్', ఆగస్టులో 'మాన్ సూన్ హైజీనిక్', సెప్టెంబరు లో 'గ్రీన్ ఏ.పి', అక్టోబరులో 'క్లీన్ ఎయిర్', నవంబరులో "పర్సనల్ అండ్ కమ్యునిటీ హైజీన్", డిశంబరు మాసంలో 'ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్' థీమ్‌లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలిని నిర్వహించి, మానవహారాన్ని నిర్వహించారు. అంతకముందు మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు వర్ధంతి సందర్భంగా బోసు బొమ్మ కూడలి వద్ద ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చిన్నారులకు, గర్భిణీలకు స్థానిక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార కిట్లను, అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, మున్సిపల్ కమిషనర్ సి హెచ్ సత్యనారాయణ, తహసీల్దార్ ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- చింతూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా

పతి నెల 3 వ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ధివాస్' పేరుతో ప్రతీ గ్రామంలో పరిశుభ్రతే లక్ష్యంగా అనేకరకాల పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్, ఆద్వర్యంలో చింతూరు ప్రధాన కూడలి లో మానవహారం చేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు .అనంతరం ర్యాలీగా బయలుదేరి బస్ స్టాండ్ నందు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో అనేకరకాలైన పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టా రు . ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలను ప్రతీ పౌరులు గమనించి స్వచ్ఛ ఆంధ్రను నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ కోరారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన యమ్.పి.డి.ఒ శ్రీ చైతన్య ను ప్రాజెక్టు అధికారి అభినందించి టీం కు భహుమతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల తరఫున శాపిడ్ సంస్థ ప్రతినిధులు అహ్మద్ అలీ బృంధం, యం.పి.పి శ్రీమతి అమల , డిప్యూటీ డి.యం.హెచ్.ఓ పుల్లయ్య, యఫ్.ఆర్.ఒ అబ్దుల్ కలం ఆజాద్, తహశీల్దార్ చిరంజీవి, ఈ.ఓ.పి.ఆర్.డి జి.మోహన్ రావు, అన్నీ శాఖల ఉద్యోగస్తులు, ఆటో యూనియన్ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

బలిజిపేట : స్వచ్ఛ ఆంధ్ర సత్య దివాస కార్యక్రమానికి బలిజిపేట

మండలంలో ఎంపీపీ గుడివాడ నాగమణి జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్ శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీపురు పట్టి శుభ్రత కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కలుపు మొక్కలను తొలగించారు దేశములో అత్యంత పరిశుభ్రత రాష్ట్రముగా మన రాష్ట్రము ఉండాలని కోరారు ఈ కార్యక్రమాన్ని విజయవంతముగా నిర్వహించుటకు ప్రజలు ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు ఇందులో భాగముగా గ్రామాలు పట్నాలలో మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు పరిసర ఏర్పాటు చేసుకోవడం మన బాధ్యత అన్నారు చెత్త కుప్పలు తొలగించి మురుగు కాలువ శుభ్రము చేయడము తాగు నీటిలో క్లోరినేషన్ చేయటం తడి చెత్త పొడి చెత్త కార్యక్రమాన్ని కొనసాగించటం మరుగుదొడ్ల ఉపయోగించటం కార్యాలయమును పరిశుభ్రముగా ఉంచటం బహిరంగ మలవిసర్జన రహిత పంచాయితీలుగా మారాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విలీది సాయిరాం ఏపీఓ కేశవరావు అంగన్వాడి పి ఓ సులేఖ మరియు సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు మండల పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు వివిధ శాఖ అధికారులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారుఈ పి ఓ ఆర్ డి కె పుష్పారావు మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బెలగాం/ పార్వతీపురం : స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, జిల్లా మలేరియా అధికారి వై. మణి సిబ్బందితో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగణంలో శనివారం చేపట్టారు. పరిసరాల్లో ఉన్న వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారంను ఊడ్చి తొలగించి ఆవరణను శుభ్రం చేశారు. సేకరించిన చెత్తను వెను వెంటనే దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యంపై పరిసరాల పారిశుధ్యం యొక్క ప్రభావం ఎంతో ఉంటుందని, అపరిశుభ్ర పరిసరాల వలన అనేక రోగాలు దరి చేరుతాయని ప్రతీ ఒక్కరూ విధిగా పరిశుభ్రత పాటించాలని, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, ఆరోగ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా గంగవరం

సచివాలయం వద్ద ఎంపీడీవో పీజీ రామకృష్ణ సర్పంచ్ కలుముల అక్కమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు. పీజీ రామకృష్ణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలమని ఆయన అన్నారు. సందర్భంగా ద్యోగులు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బులియమ్మ కోఆప్షన్ సభ్యులు చిన్నారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి రామలత, వీఆర్వో వెంకన్న దొర అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎంలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

వై.రామవరం : మండలంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్

ముఖ్య అతిథి గా హాజరయ్యారు.తహసీల్దార్ వేణుగోపాల్, పలువురు అధికారులు, సిబ్బంది, టీడీపీ మండల అధ్యక్షులు పల్లాల వెంకట రమణారెడ్డిలు పలుచోట్ల తుప్పలు,డొంకలు నరికి పరిసరాలు శుభ్రం చేశారు.ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర ను నిర్వహించాలని సిబ్బందికి అధికారులు సూచించారు. కార్యక్రమంలో సీఐ నరసింహమూర్తి, ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో కేంద్రంలో స్థానిక

ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మక ప్రతినెల 3వ శనివారం నిర్వహించుటకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది ప్రతి గ్రామంలో కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు ఎస్ ఆర్ జి ఎస్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బందితో ర్యాలీ నిర్వహించి మక్కువ నాలుగు రోడ్ జంక్షన్ లో మానవహారంగా నినాదాలు చేస్తూ జనాలకు చైతన్య పరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఏపీవో సంభంగి ఈశ్వరమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

బెలగాం : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం

మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. భాస్కరరావు శనివారం పార్వతీపురం మండలం బందులుప్పి పిహెచ్సీని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను పరిశీలన చేసి పారిశుభ్రంలో పాల్గొని సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తదుపరి పారిశుధ్యం ప్రతి నెల 3వ శనివారం చేసి పరిసరాలను శుభ్రం చేయించమని ఆదేశించారు. పిహెచ్సీ యొక్క పరిసరాల శుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పిహెచ్సీలో అన్ని విభాగాలు పరిశీలన చేసి రికార్డులు రిపోర్టులు టార్గెట్లు రివ్యూ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన లాబ్ నందు షుగర్, హెచ్.బి పరీక్షలు చేయించుకుని రిపోర్టులను పరిశీలించారు. తనిఖీలో ఆయనతో పాటు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్, సిసి శ్రీనివాసరావు, పిహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎస్ఎంకె తిరుమల ప్రసాద్, డాక్టర్ పి. శ్రీకాంత్, శ్రీరాములునాయుడు, పిహెచ్సీ సిబ్బంది ఉన్నారు.

పెదబయలు : మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో పూర్ణయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయం లో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పెదబయలు మండల స్థాయి అధికారులు అందరూ కలిసి మండల పరిషత్ కార్యాలయం మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలను పరిశుభ్ర పరిచారు అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం నుండి పెదబయలు మూడు రోజుల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించి పరిశుభ్ర రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు గాను స్వచ్ఛత కోసం అంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో ఎల్ పూర్ణయ్య మాట్లాడుతూ12 నెలలకు 12 టీములతో కార్యక్రమా నిర్వహణకు చర్యలు చేపట్టడం జరిగినదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ను ప్రోత్సహించడం పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజా ఆరోగ్య పరిరక్షణ పర్యావరణం పై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం పర్యాటకులు యాత్రికులు మరియు పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణమును కల్పించడం ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం మరియు పిల్లలు భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రత పై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మార్గదర్శకాలు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామి చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నందున స్థానిక ప్రజా ప్రతినిధులను మరియు ప్రజలను భాగస్వామ్యం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం స్వచ్ఛభారత్ కు సంబంధించిన ప్రతిజ్ఞను చేయించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఈరోజు పెదబయలు మండలంలో ఉన్నటువంటి 23 గ్రామపంచాయతీలలో పరిధిలో కూడా పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్నటువంటి అన్ని శాఖల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెదబయలు మండలం పరిధిలో మొత్తం 12 వ్యక్తిగత ఇంకుడు గుంతలు పనులను ప్రారంభించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులను కూడా ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గండేరు.రంగారావు వైస్ ఎంపీపీ కొర్రా.రాజబాబు, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిఓపిఆర్డి నరసింహారావు , అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు ఏపీఎం దేవా మంగ, వెటర్నరీ డాక్టర్ అన్ని మండల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖాధికారి ఆధ్వర్యంలో 400 మంది డ్రైవర్లకు (ఆటో, మాక్సీ, క్యాబ్, లారీ) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. శశి కుమార్ తెలిపారు. వాహన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ ప్రమాదాలు, అధిక ప్రయాణికులతో ప్రయాణం, హెల్మెట్ ధారణ, ఓవర్ స్పీడ్ ఇతర రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు, శారీరక ధృఢ పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. సమస్య ఉన్న వారికి వైద్య శాఖ సిబ్బంది మందులను ఉచితంగా ఇచ్చారని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. సీతారాం, జి. సత్యనారాయణ, ఎన్. రమేష్, బి. కాశీరాం నాయక్, జనరల్ ఫిజీషియన్ డా. హరి జగన్, జనరల్ ఫిజీషియన్ మెడికల్ ఆఫీసర్ డా.పి.నారాయణరావు, జనరల్ ఫిజీషియన్ డా. చంద్, ల్యాబ్ టెక్నీషియన్ టి. వెంకట రమణ, ఫార్మసిస్ట్ కె. రవి, ఆప్టోమెట్రిస్ట్ టి. శ్రీనివాసరావు, ఎంఎన్‌ఓలు కె. కార్తీక్, జి.సురేష్, మనో, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుళ్లు, హెూం గార్డు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

20 నుండి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం/వీరఘట్టం : క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపట్టాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా కె. విజయపార్వతి, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్‌మోహనరావు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ మేరకు వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు గుర్తించే కార్యక్రమం (ఎల్ సిడిసి సర్వే) పై నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని సర్వేకి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈనెల 20 తేదీ నుండి జరగనున్న లెప్రసీ సర్వే ముందస్తు ప్రణాళికతో నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పూర్తి స్థాయిలో చేపట్టాలని, గృహ సందర్శనలు చేసి కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి, వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. చర్మంపై స్పర్శ లేని, నొప్పి లేదా దురదలు లేని మచ్చలు, ఎర్రని లేదా రాగి రంగు మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పి లేని బొడిపెలు, నొప్పిగా ఉన్న నరములు కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం, అర చేతులు, కాళ్ళు పాదాలు స్పర్శ లేకపోవడం, పొడిబారిపోవడం లక్షణాల ద్వారా గుర్తించవచ్చు అని అన్నారు. తదుపరి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేశారు.గర్భిణీ శిశు ఆరోగ్యం పట్ల చేపడుతున్న కార్యాచరణపై సిబ్బందిని ఆరా తీశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది గృహ సందర్శనలు చేసి గర్భిణీలు ఐరన్, కాల్సియం మాత్రలు మరియు పౌష్టిక ఆహారం సక్రమంగా తీసుకుంటున్నారా లేదా అనేది పర్యవేక్షించాలని సూచించారు. ఎన్సిడి సర్వే, స్కూల్ హెల్త్, అంగన్వాడీ ట్రైనింగ్, సాన్స్ సర్వేలపై అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సీ ల్యాబ్ తనిఖీ చేశారు. కుక్క కాటు ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. తదుపరి పిహెచ్సీ ప్రాంగణంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. బి. ప్రదీప్ కుమార్, జిల్లా కార్యాలయ డెమో వై. యోగేశ్వర రెడ్డి, డిఎస్ఓ శంకర్, సూపర్వైజర్స్ జనార్ధనరావు, ఆదిలక్ష్మీ, శాంతకుమారి, విజయనంద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యానికి ఆదివాసి ట్రస్ట్ హెల్త్ కార్డ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలంపడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : లివర్ సమస్యతో బాధపడుతున్న కొర్ర సీతన్నకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆదివాసి ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ చైర్మన్ కే బాలం పడాల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తనను కలిసిన అల్లూరి జిల్లా జీకే వీధి మండలం పనసలొద్ది గ్రామానికి చెందిన కొర్ర సీతన్న గడచిన కొన్నిరోజులుగా "లివర్" సమస్య తో బాధపడుతూ చింతపల్లిలో తనను కలిసి సమస్యను వివరించగా విషయం తెలుసుకున్న తాను స్థానిక "ఆదివాసి ట్రస్ట్ కార్యాలయం ద్వారా ట్రస్ట్ హెల్త్ కార్డ్ ఇచ్చి మెరుగైన వైద్యం (శస్త్ర చికిత్స) కోసం విశాఖ కార్పొరేట్ ఆసుపత్రికి పంపించడం జరిగిందన్నారు. ఇటువంటి సదవకాశాలను దీర్ఘకాలిక రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.

సిపిఎం సీనియర్ శాఖ సభ్యులు ముదుగుల పోశాలు మృతి

ఆయన మృతి పట్ల సిపిఎం శ్రేణులు నాయకులు సంతాపం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలలోనీ పెద్దమటపల్లి పంచాయతీలోని వడ్డీ గుంపు గ్రామానికి చెందిన ముదుగుల పోశాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ (65) శనివారం ఉదయం మృతి చెందడం జరిగింది. అతనికి భార్య ,ఇద్దరు కుమారులు ఉన్నారు సిపిఎం శ్రేణులు జిల్లా నాయకులు సోయం చిన్నబాబు రేఖ పల్లి సర్పంచ్ పూనం. సరోజిని తోపాటు సిపిఎం బృందం స్వగహానికి వెళ్లి అతని కుటుంబానికి ధైర్యం చెప్పి, ఆయన మృత దేహానికి సంతాపం తెలియజేసి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. జిల్లా నాయకులు చిన్న బాబు మాట్లాడుతూ ఆయన పార్టీకి ఎంతో కృషి చేశాడని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని పార్టీ చేసిన ఉద్యమాల్లో పాల్గొన్నారనీ ఆయన సేవలు మరువలేవని ఆయన ఆశయాలను సాధించాలని వారన్నారు. జోహార్. పోసాలు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రకాష్ రావు చిక్కాల. పద్మారావు, చింతూరు శాఖ సభ్యులు పల్లపు రాములు, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణాలపై అవగాహన

విశాలాంధ్ర-పాలకొండ : వాహనదారుడు సురక్షితమైన ప్రయాణాలు సాగించాలని యంవిఐ, టి.వేణుగోపాల్ పేర్కొన్నారు కొండాపురం కుడలిలో శనివారం వాహన దారులకు వాహన నిబంధనలపై అవగాహన కల్పించారు, ఇటీవల కాలంలో ప్రమాదాలు జరుగుతున్నందున అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు రేష్ డ్రైవింగ్ వద్దని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు,ఆటో డ్రైవర్లు వాహన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతివేగం పనికిరాదని అన్నారు.గమ్యస్థానాలకు వేగంగా వెళ్లాలి అనే ఆలోచనతో వాహనాలు నడుపుతుండడం సరికాదని అన్నారు ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక మంది ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు, వాహన తనిఖీలు చేపట్టారు, ఆయనతోపాటు ఎన్ నవీన్ కుమార్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

వాలీబాల్ ఆర్చరీ క్రీడలను ప్రారంభించిన జమాల్‌ఖాన్

విశాలాంధ్ర-చింతూరు : మండల కేంద్రంలో శనివారం జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, ఆర్చరీ క్రీడలను జమాల్ ఖాన్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలని ఆరోగ్య విషయంలో కూడా శ్రద్ధ వహిస్తూ దురలవాట్లకు దుర్ వ్యసనాలకు కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని మితిమీరిన అలవాట్లు ఆరోగ్యానికి కీడు చేస్తాయని క్రమశిక్షణతో వ్యాయామం చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఆరోగ్యంతో పాటు సమాజంలో గౌరవ ప్రతిష్టలను కాపాడుకునే దిశగా యువత నడవాలన్నారు. దేశానికి వెన్నుముకగా యువత ఉండాలని భావితరాలు నేటి యువతపైనే ఆధారపడ్డాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, షాజహాన్, విక్కీ, పి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ ధ్యేయం

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ డిపోలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల శనివారం ఆర్టీసీ డిపోలో, డిపో మేనేజరు పి.వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది అందరికీ,పలు సూచనలు చేశారు, ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, సుఖమని శుభప్రదం అని,అలాగే బస్సు నడిపేటప్పుడు ఏకాగ్రతతో, నడిపి, ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని అలాగే బస్టాండ్ల వద్ద మరియు,రద్దీగా ఉండే ప్రదేశాల్లో,అబ్జర్వేషన్ చేసుకుంటూ జాగ్రత్తగా నడపాలని,ఈ మాస ఉత్సవాలు ఈరోజు నుండి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు, జరుగుతాయని తెలిపారు ఏకాగ్రతతో డ్రైవర్స్ బస్సులు నడపాలని సూచించారు. అందరు జాగ్రత్తగా వ్యవహరించాలని, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎఫ్. జగన్నాథం, ఏడీసీలు భాసూరుకృష్ణ మూర్తి, జగన్నాథం డీఎస్వి.రాజు, ఎస్డీఐ ఎస్ఎన్.రాజు, సెక్యూరిటీ హెడ్ గార్డ్ రాముబాబు, అన్ని యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో గ్యారేజీ ట్రాఫిక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్‌లు ఐటీడీఏ పీవో ఆవిష్కరణ

విశాలాంధ్ర-చింతూరు : ఈనెల 16 తేదీ నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే జాతీయ రహదారి మాసోత్సవాల పోస్టర్, బ్యానర్, స్టిక్కర్ లను చింతూరు గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ శనివారం ఐటిడిఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఆర్టీఏ యూనిట్ ఆఫీస్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.చెల్లారావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 19, జనవరి 2025

యుగ పురుషుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసి తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నవరస నటనా సార్వభౌముడు, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, చల్లంగి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, దేపూరి వెంగళయ్య, మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం లతో కలిసి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అన్నారు. నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలని నినాదంతో పెట్టిన పార్టీ తెదేపా అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన మహా పురుషుడు ఎన్టీఆర్ అన్నారు. నటుని గానే గాక రాజకీయ రంగంలోనూ చరిత్రలను తిరగరాసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్నెన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ప్రజల పక్షాన నిలిచిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెదేపా అన్నారు. కోటి సభ్యత్వాల నమోదుతో చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, బేరా సత్యనారాయణ, గోకాడ సత్యనారాయణ, నాయకులు దొరబాబు, జి మంగు, కంట వెంకటరమణ, షేక్ ఖాసిం వల్లి, జి అబ్బాయి నాయుడు,, మామిడి రాజబాబు, చెన్నకేశవ సోమేశ్వరరావు, ఏనుగుల సత్యనారాయణ, మంగులు ఉపేంద్ర, చిందాడ అప్పారావు, మహిళా నాయకురాలు దేపూరి కృష్ణవేణి, బేతా నూకరత్నం, సేవా ఈశ్వరమ్మ, ఇతర నాయకులు, జనసైనికులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 29వ

వర్ధంతిని స్థానిక టిడిపి మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం కిడారి సామాజిక భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన తెలుగువారి ఖ్యాతిని దేశంలో నలుమూలల చాటి చెప్పిన మహా ఘనుడు నందమూరి తారక రామారావు న ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, నాగేశ్వరరావు మాజీ ఎంపీపీ ద న్నేరు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి టీ చిన్నగే న్ను, మాజీ సర్పంచులు ఆనందరావు, సుబ్బారావు, నాయకులు జక్కయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎటపాక కేంద్రంలో ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీను, ఎటపాక సర్పంచ్ కారం. వెంకటేశ్వర్లు , ఎక్స్ జడ్పీటీసీ గోడేటి రవికుమార్, అనుగోజు మురళి, దాడి ప్రవీణ్ గోసుల వీర్రాజు, పసుపులేటి రాంబాబు, ముప్ప రాము ముప్ప సందీప్, పెద్దినేని వెంకటేశ్వర్లు ఊకెముత్తయ్య, సత్యనారాయణ, రమేష్, సామ్య, శంకర్, రవి నాయక్, రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదని, ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారనీ, రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన నాయకుడు ఎన్టీరామారావుని పేర్కొన్నారు.

దేవీపట్నం : దేవీపట్నం మండలం ఇందుకూరుపేట

గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోస్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి పూల మాలతో అలంకరించారు. సినిమాల్లో, రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు వారు గర్వంచే విధంగా పని చేసిన ఎన్టీఆర్, తెలుగు ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. .కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాలూరు: మండలంలో శివరాంపురం గ్రామంలో ఎన్టీఆర్

28 వ వర్ధంతి వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివరాంపురం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.

తెలుగు వారి కీర్తిని దశదిశలా చాటిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు.ఎన్టీఆర్ మరణించిన ఆయన చేసిన సేవలు చిరకాలం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయన్నారు.సినీ రాజకీయ రంగాల్లో ఆయన చరిత్ర సృష్టించారన్నారు.తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో ఢిల్లీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో తెదేపా సీనియర్ నాయకులు కరిబుగత భాస్కరరావు, మత్స శ్యాం, ఆముజూరు.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: అన్న నందమూరి తారక రామారావు 29వ

వర్ధంతి వేడుకలు మండల కేంద్రం లోనీ ఎటపాక లో నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాటిచలపతిరావు. దుద్దుకూరి వెంకయ్య. దుద్దుకూరి ముత్తయ్య, బండారుపల్లి హరినాథ్ బాబు, సక్కుర్తి శంకర్ సరిహద్దు వెంకన్న, పాటి సంపత్, పాలడుగు నవీన్, దుద్దుకురి రాము, పోటు వెంకన్న, త్రైనపు సత్యనారాయణ, ఇలా సాగరపు నరేష్, చిక్కాల సత్యనారాయణ, మాదినేని వెంకట్రావు, ఎల్లంకి కిట్టయ్య, దువ్వాకుల శివ, దువ్వాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఎప్పటికీ చెరగని ముద్ర లేనని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాము అర్జున అన్నారు. శనివారం నెల్లిపూడిలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గంగవరం మండల ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్ అమూదాలబంద ఎంపీటీసీ పండా ఆదినారాయణ, నియోజకవర్గం నాయకులు బండి వెంకటరమణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి పామర్తి వీరబాబు, తెలుగు యువత అధ్యక్షులు బొట్టా కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సింహాద్రి రాంబాబు, నియోజకవర్గం సోషల్ మీడియా పులాగే రాజు, నెల్లిపూడి గ్రామ నాయకులు పిసా అధ్యక్షులు అన్నిక నాగేశ్వరావు, తుపాటి నాగేశ్వరావు, కొంజర్ల సత్యనారాయణ, దుమ్ముల రాంబాబు, మాడిమి వందనం, గొల్లపల్లి స్వర్ణ, గంగరాజు, ఆచార్య, జట్ల కొండ, మొల్లేరు నాయకులు గుత్త శ్రీరాములు, కమ్మరి రాంబాబు మండల జనసేన నాయకులు జగ్గ గోపాల్ కృష్ణ, చింతపల్లి రాంబాబు గంగవరం తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూనవరం : దివంగత మాజీ ముఖ్యమంత్రి కూనవరంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది.

రోగులకు పండ్లు, పాలు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ తెలుగుదేశం నాయకులు ఎడవెల్లి భాస్కరరావు ఎడవల్లి కన్యకా పరమేశ్వరి బరపాటి ప్రకాష్ పోడియం అప్పారావు నోముల సత్యనారాయణ గద్దిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం. : ఆంధ్రుల ఆరాధ్య నటుడు యుగ పురుషుడు, నటరత్న నందమూరి తారక రామారావు అని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సభలో కొనియాడారు. మండల కేంద్రం రేకపల్లి జంక్షన్లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం పూలతో అలంకరణ చేసి నూతనంగా తీర్చిదిద్ది నారు. వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా జమాల్ ఖాన్ను ఆహ్వానించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జమాల్ ఖాన్ మాట్లాడుతూ తొమ్మిది నెలల కాలంలోనే ప్రాంతీయ తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని ఓడించి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. భాషా ప్రాంతీయతత్వం తెలుగు తేజం ఉట్టిపడేలా పార్టీని బలోపేతం చేసి, యువతలో చైతన్యం నింపిన చైతన్య మూర్తి నందమూరి తారక రామారావు అన్నారు. అనంతరం జెకెసి టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విఆర్ పురం మండలంలో ఇటీవల మృతి చెందిన పెద్దమట్టపల్లి గ్రామస్తులు పోషాలు, అన్నవరం గ్రామానికి చెందిన కారం బొజ్జి, పోచవరం గ్రామానికి చెందిన కనకారెడ్డి, గుర్రంపేటకు చెందిన పూనం వెంకయ్య బాధిత కుటుంబాలకు మూడు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం కూనవరం మండలంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో జమాల్ ఖాన్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందమూరి గెటప్పులో వేషధారణ చేసిన సవలం రాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హాజరైన కార్యకర్తలకు పులిహోర స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, బొ ర్ర నరేష్, సిద్దు మాజీ మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు సరఫరాజ్, బొర్ర నరసింహారావు, ఆది , రాంబాబు, కూనవరం నాయకులు ఎడవల్లి భాస్కర్, షరీఫ్, బరపాటి ప్రకాష్, ఉమా మహేశ్వరరావు, పోడియం అప్పారావు, మాజీ సర్పంచ్ సునీత, గడేసుల రంజిత్ కుమార్, రసూల్, చింతూరు పి సాల్మన్ రాజు, పాల్గొన్నారు.

సీలేరు : జీకేవీధి మండలం సీలేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నలుదిశలా చాటిన మహానీయుడు విశ్వవిఖ్యాత

నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా కూటమి నాయకులు అభిమానులు అందరూ కలిసి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఎంతో గొప్ప మహానీయుడు తెలుగు జాతి ప్రజలే కాకుండా దేశ ప్రజల మన్నన పొందిన ఉన్నతమైన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : ప్రజల గుండెల్లోచి రస్మరణీయుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమాల్ ఖాన్ పేర్కొన్నారు. మండల కేంద్రం రేకపల్లిలోని జంక్షన్ నందు ఎన్.టి.రామారావు 29వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి న ఘనత ఎన్టీఆర్దేనని ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, బుర్కా కన్నారావు, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు జి చంద్రయ్య మల్లికార్జునరావు, సూర్యప్రకాశరావు చంద్రశేఖర్ దుర్గారావు సత్యనారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 6 నుండి శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలం గాడిదపాయి గ్రామంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి. గోపినాయుడు స్థానిక యువతతో కలిసి అఖిల భారతీయ యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభల వాల్ పోస్టర్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6 నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర 22వ మహాసభలకు ప్రతి ఒక్క యువతి యువకులు కచ్చితంగా హాజరై జయప్రదం చేయగలరని కోరారు. ఇందులో సిపిఐ సీతంపేట మండల కార్యదర్శి కూరంగి జగదీష్, మరియు గాడిదపాయి గ్రామ యువత పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపట్టాలి

వైద్య సిబ్బందికి డిప్యూటీ డిఎంహెచ్ఓ, జిల్లా ప్రోగ్రాం అధికారి సూచన

విశాలాంధ్ర-వీరఘట్టం : ఈ మేరకు వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు గుర్తించే కార్యక్రమం(ఎల్ సిడిసి సర్వే) పై శనివారం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని సర్వే కి సంబంధించి పలు సూచనలు చేశారు.ఈనెల 20 తేదీనుండి జరగనున్న లేప్రసీ సర్వే ముందస్తు ప్రణాళికతో నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పూర్తి స్థాయిలో చేపట్టాలని,గృహ సందర్శనలు చేసి కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి, వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. చర్మంపై స్పర్శ లేని,నొప్పి లేదా దురదలు లేని మచ్చలు,ఎర్రని లేదా రాగి రంగు మచ్చలు, చెవులపై,వీపుపై,ఎదపై నొప్పిలేని బొడిపెలు, నొప్పిగా ఉన్న నరములు కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం, ఆరు చేతులు,కాళ్ళు పాదాలు స్పర్శ లేకపోవడం, పొడిబారిపోవడం లక్షణాల ద్వారా గుర్తించవచ్చని అన్నారు. తదుపరి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేశారు.గర్భిణీ శిశు ఆరోగ్యం పట్ల చేపడుతున్న కార్యాచరణ పై సిబ్బందిని ఆరా తీశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది గృహ సందర్శనలు చేసి గర్భిణీలు ఐరన్,కాల్సియం మాత్రలు మరియు పౌష్టిక ఆహారం సక్రమంగా తీసుకుంటున్నారా లేదా అనేది పర్యవేక్షించాలని సూచించారు.ఎన్సిడి సర్వే, స్కూల్ హెల్త్,అంగన్వాడీ స్క్రీనింగ్,సాన్స్ సర్వే లపై అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సీ ల్యాబ్ తనిఖీ చేశారు.కుక్క కాటు ఇంజక్షన్లు లభ్యత పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. తదుపరి పిహెచ్సీ ప్రాంగణంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా బి.ప్రదీప్ కుమార్, జిల్లా కార్యాలయ డెమో వై.యోగేశ్వర రెడ్డి, డిఎస్ఓ శంకర్, సూపర్వైజర్స్ జనార్ధనరావు, ఆదిలక్ష్మీ, శాంతకుమారి, విజయనంద్, వైద్య సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

పోలమాంబ జాతర పనులు వేగవంతం చేయాలి

పార్వతీపురం సబ్ కలెక్టర్ అసుతో శ్రీవాత్సవ్



విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో సంబర పోలమాంబ జాతర పనులు వేగవంతం చేయాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ అసుతో శ్రీ వాత్సవ్ అన్నారు పోలమాంబ జాతర ఏర్పాట్లను శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదురుకుడి వెనుక క్యూలైన్లు రహదారి వద్ద మెట్లును పరిశీలించి అసంతృప్తి వ్యక్తపరిచారు అదే విధంగా ఎలక్ట్రికల్ శాఖ వారితో మాట్లాడి ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు కాలువల పైన పలకలను ఏర్పాటు చేయాలని సూచించారు వెంటనే పనులు వేగవంతం చేయాలని తెలిపారు ఇంతవరకు జరిగిన పనులు పరిశీలించారు పనులు వేగవంతంచేయాలని గోముకి నది తీరాన రహదారి మెరుగుపరచాలని సూచించారు రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని దిశ నిర్దేశం చేశారు పంచాయతీరాజ్ ఏఈ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు ఇకపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అన్నారు అధికారులు గ్రామస్తులు సమన్వయంతో పనిచేసే జాతర విజయవంతానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. చదునుగుడి వనం గుడి పరిసరాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు సంఖ్య పెంచాలని దేవాదాయ శాఖ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తాసిల్దార్ షేక్ ఇబ్రహీం ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఇతర శాఖల అధికారులు

మరియు సంబర వైస్ ప్రెసిడెంట్ అల్లు వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఆగని కాల్ మనీ వేధింపులు

విశాలాంధ్ర-దేవీపట్నం : ఏజెన్సీ ఏదో మూల గిరిజనులు ఆర్థిక నేరాలకు పాల్పడే అక్రమార్కుల చేతులకు చిక్కి అవస్థలు పడటం ఇటీవల పరిపాటిగా మారింది.గిరిజన గ్రామాల్లో కాల్ మనీ వడ్డీ వ్యాపారాలు ఎటువంటి అనుమతులు లేకపోయినా గిరిజనేతర్లతో ఇష్టానుసారం వ్యాపారాలు చేస్తూ గిరిజనులు ఆర్థికంగా మానసికంగా పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇటీవల ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న పట్టించుకొనే నాథుడే కరువైయారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాజమండ్రి కి చెందిన స్వాతి నాయుడు ఫైనాన్స్ కంపెనీ వడ్డీ లేని వ్యాపారం అంటూ పదిమంది గ్రూప్ గా చేరి మూడు చొప్పున ముప్పై వేలు కడితే ఆ తర్వాత వారికి లక్ష రూపాయలు ఋణం ఇస్తామని చెప్పి జనాలతో డబ్బులు కట్టించు కొని ఆ తర్వాత బోర్డు తిప్పేసిన సంఘటన ఒకటి వెలుగులోకి రాగా, ఆ తర్వాత కాల్వ కింద రెడ్డి ఒకరు నిర్వాసితుల ఆర్థిక ఇబ్బందులను ఆసరా చేసుకొని ప్రభుత్వం నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ ని భాధితుని ఏకంగా బ్యాంకు కు తీసుకెళ్లి ఉన్నదాంతా లాకేసికొని నిర్వాసితుడు ని నిండా ముంచిన సంఘటన కూడా ఇటీవలే జరగటం అది స్వయంగా భాదితులు ఉన్నతాధికారుల దృష్టికి స్వయం గా తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన చెందిన తీరు అందరిని కలచి వేచినా పిర్యాదు అందుకున్న అధికారులకు చీమ కూడా కుట్టినట్టు కాలేదు. ఇదిలా ఉండగా తాజా గా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో ఒక గిరిజనేతరుడు మాజీ పోస్టల్ ప్రభుత్వ ఉద్యోగి మనీ లాండరింగ్ వ్యాపారం చేస్తూ వడ్డీ చక్ర వడ్డీ అని ఇష్టానుసారం వసూలు చేస్తూ అసలు జమ చేసుకునే కూడా వారు పెట్టిన ప్రామిసరీ నోట్లు ఇవ్వకుండా తిరిగి కోర్టులో కోర్టులో వేసి ఒక చిరుద్యోగి మహిళా గిరిజన ఉద్యోగిని పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఇతను గతంలో ఇందుకూరుపేట పోస్టల్ లో జాబు చేస్తూ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులను అలాగే పోస్టల్ డిపార్ట్మెంట్ కి సంబంధించి దొంగ పాస్వర్డ్ తో కొన్ని లక్షల రూపాయలను కాజేసి ఉద్యోగంలో సస్పెండ్ అయ్యి జైలుకు వెళ్లి వచ్చి తిరిగి అదే డబ్బులతో గిరిజనులకు వడ్డీ వ్యాపారం చేస్తూ చలామణి అవుతున్నాడు.ఇతనికి కొంతమంది ప్రజాప్రతినిధులు అండ ఉండటం తో ఆడింది ఆట పాడింది పాట గా మారింది. అసలు ఏజెన్సీలో షెడ్యూల్ ప్రాంతంలో వడ్డీ వ్యాపారాలకు అనుమతి లేనప్పటికి కొందరు అండతో అతను సుమారు 80 లక్షల నుంచి కోటి రూపాయల వరకు మండలంలో గిరిజనులకు గిరిజనేతరులకు వడ్డీలకు డబ్బులు ఇచ్చి వ్యాపారం చేస్తు ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ సంపాదన ఇందుకూరుపేట గ్రామంలో రెండు ఇల్లు కొంతమూరులో ఒక ఇల్లు కలదు ఇందుకూరుపేట గ్రామంలో ప్రభుత్వ బంజర్ భూమిలో సర్వే నెంబర్ 33లో రెండు షాపులు ఒక బిల్డింగు అనధికారికంగా కట్టి ఉన్నాడు ఇలాంటి వారిపై కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి వారు మండల రెవెన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకొని ఇతనికి శిక్షించవలసిందిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు.

పల్లెలో బెల్టు దందా

విచ్చలవిడిగా దందా కొనసాగుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు నెలవారీగా మామూల మత్తులో అధికారులు?

విశాలాంధ్ర-ఎటపాక : పల్లెలో బెల్టు దందా కొనసాగుతూనే ఉంది. ఎటపాక మండలంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉదయం 5 గంటల నుండి మొదలై రాత్రి ఒంటిగంట వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కొనసాగుతాయి. కానీ బెల్ట్ షాపులకు 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం . మండల కేంద్రంలో వైన్స్ లు రాత్రి 10 గంటలకు మూసివేయగా బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టిన క్షణం ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది.

పేరుకే కిరాణం అమ్మేది మద్యం? మండల కేంద్రంలోను గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాప్

లో యజమానులు సిండికేట్ గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనేవిధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామాల్లో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది. మండలాల వ్యాప్తంగా ప్రతినెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు పోతున్నాయి. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ పోలీస్ అధికారులు అండదండలతో మండలాల్లో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాప్ లు తలపించే విధంగా చేస్తున్నాకానీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అధిక ధరలకు విక్రయాలు : మండల కేంద్రాల్లో లోని ఎటపాక, నెల్లిపాక ఉన్న మద్యం షాపుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరుగుతుండగా బెల్టు షాపుల నిర్వాహకులు మాత్రం అధిక ధరలకు విక్రయించి మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రై డే నిర్వహించిన గాని గ్రామాల్లో జోరుగా విక్రయాలు కొనసాగుతున్నాయి.ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా వచ్చినా చర్యలు తీసుకోవడం లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించాలంటూ పలువురు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి బెల్టు దందా ను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.